ఈసారి చాలా రోజులకొచ్చింది 'మల్లీశ్వరి.' హడావుడిగా వచ్చాడు కేశవరావు. టిక్కెట్ల క్యూ చూశాడు. టైం చూశాడు.'ఫరవాలేదులే దొరుకుతుంది' అని సంతృప్తిపడి క్యూలో నుంచున్నాడు. అతనొచ్చి నుంచున్న అయిదు నిమిషాల్లో క్యూ కనపడకుండా పెరిగిపోయింది.

కేశవరావు క్యూనీ. క్యూలో వున్న జనాన్నీ పరీక్షగా చూశాడు కాసేపు. అతనికో విషయం కాస్తసందేహంగా వుంది క్యూలో వున్న జనాన్ని చూస్తే. చెవులు కనపడకుండా జుట్టు పెరిగిన "తల మాసిన వాళ్ళూ." ఈసురోమని కిర్రీక్కిందకి జారిపోతున్న మీసాల వాళ్ళూ. కిళ్ళీలు నవుల్తూ. నాలుక మీద కిళ్ళీతో. నోటినిండా దాని వూటతో. "పడోసన్"లో కిశోర్ లాగా నోరుపైకి లేపి "డకలోయార్" అంటున్న వాళ్ళూ. ఒకళ్ళ నొకళ్ళు తోసుకుంటూ నెట్టుకుంటూ తిట్టుకుంటూ ఉన్నవాళ్ళు ఆ క్యూ నిండా చాలామందే వున్నారు.

కేశవరావు ఆశ్చర్యపోయాడు. "వీళ్ళంతా ఉన్నారేమిటీ. ఇవాళ్టి నుంచేనా మల్లీశ్వరి?" అని సందేహం వచ్చి ముందాయన్ని అడిగాడు.

"మల్లీశ్వరేగా?"

"ఆ?" అన్నాడు ముందతను. కేశవరావు అలా అడిగి తనని చాలా అవమానం చేసినట్టుగా మొహం పెట్టుకుని.

కేశవరావు మళ్ళీ అతన్ని అవమానించటానికి సాహసించక అయోమయంగా చూశాడు.

'ఏందీ?' అన్నాడు ముందతను. అతనికి చెవుల్ని కప్పే కేశాలూ.... మెడని కనపడనీయని జూలూ ... మూతి పక్కలుంచి జారుతున్న మీసాలూ.

ఈ 'ఏందీ'కి మళ్ళీ జవాబు చెప్పకపోతే ముందు తలమాసినవాడితో తగాదాగావున్న అనుకుని "ఇప్పుడు మోర్నింగ్ షో మల్లీశ్వరేనా" అని అడిగాడు కేశవరావు.

"లే."

"మరేం సినిమా?" అని అడిగాడు కేశవరావు. కానీ వెంటనే వాటిలో తేదీ చూసుకున్నాడు. దూరంగా కన్పడుతున్న పోష్టర్ చూశాడు. సందేహం లేదు ఆ రోజునుంచీ మల్లీశ్వరే.

ముందతనన్నాడు "కామం తీరని కన్నెపిల్లలు."

కేశవరావు దేవుళ్ళని నమ్మడు. లేకపోతే "హరి హరీ" అనేవాడు. లేదా "శివ శివా" అనేవాడు. కేశవరావుకి అమ్మ అంటే చాలా యిష్టం. అందుకే కష్టమొచ్చినా సుఖమొచ్చినా తల్లి గుర్తొస్తుంది. ఈ కష్ట సమయంలో ముందతను ఉచ్ఛరించిన మాట వినాల్సొచ్చినందుకు పైగా మల్లీశ్వరి చూడబోతూ.... "అమ్మా" అనుకుని నుదురు పట్టుకుని విలవిల్లాడి పోయాడు.

అతన్తో మరో మాట మాట్లాడితే మరేం మాట వినాల్సొస్తుందో అని కేశవరావు మళ్ళీ అతనితో మాట్లాడలా. ఇతను మాట్లాడ్లేదుగానీ ముందతని ముందతనూ. ఇతని వెనకతనూ మాత్రం 'కామకన్యలిని' ఖండించారు. "అదికాదు అదికాదు" అన్నారు. ముందతను వీళ్ళందరిమీద నిర్లక్ష్యపుచూపు బరిపాడు. బరిపి బరిపి అంత అలక్ష్యంగానూ అన్నాడు. "షల్లీ సోరా! గిల్లీ సోర్గా?"....

"అమ్మా" అనే ఆర్తనాదం కేశవరావు హృదయాంతరాళంలో గర్జనలాగా మొదలైంది.

"కామం తీరని కన్నెపిల్లలే."

"అమ్మా! అమ్మా!" పాపం కేశవరావు.

"నిన్న నేను చూశా గదా యిక్కడే" అన్నాడు ముందతను.

ముందతని ముందతనూ, ఈయన వెనకతనూ రుజువులూ సాక్ష్యాలూ నిదర్శనాలూ వగైరాలతో ముందతన్ని నిరాశవర్చారు. ముందతనికి ఆ రోజు తనకి నచ్చిన నిన్న చూసిన సినిమా గాక ఏదో 'షల్లీ సోరి' అనే డబ్బా సినిమా అనే జ్ఞానోదయమయ్యేసరికి బాగా నిరాశపడ్డాడు. "మల్లీ సోరి" పోష్టరెంక చివరి ఆశగా చూశాడు. మల్లీశ్వరి నిండుగా బట్టలు కట్టుకుని వుంది. పైగా ఆమె వాటిని మార్చే మనిషిలా కూడా కనపడలేదు. పక్కనే "పాత ఎన్టీవోడు" చొక్కా బనీనూ కూడా లేకుండా వున్నాడుగానీ 'కొత్తెంటీ వోడి' లక్షణాలేమీ లేవు. ఏది ఏమైతేనేం ముందతనిజ్ఞాననేత్రానికిబాగా అర్థమైంది మరో అయిదునిమిషాల్లో తనో ఘోర ప్రమాదంలో చిక్కుకోబోయి ఇప్పుడుతప్పుకున్నట్టు. వెంటనే క్యూ నొదిలేశాడు. క్యూ కొంచెం తగ్గడమే కాదు కదిలింది కూడా. కేశవరావు ఆలోచనల్లో పడ్డాడు.


అతనికి జుట్టు అలా పెంచుకునేవాళ్ళంటే మంట. ఎవరిష్టాలు వారివి. "ఎవరి జుట్టు ఎంతెంత పెంచుకోవాలీ" అనేది వారి వారి యిష్టం అని కేశవరావుకి తెలుసు-కానీ.... వాళ్ళంటే ఈయనకి మంటే. వాళ్ళు నూటికి నూరుపాళ్ళు జులాయిలేనని అతని గట్టి నమ్మకం.

కేశవరావుకొక కొడుకున్నాడు. పేరు నాగరాజు. మల్లీశ్వరిలో నాగరాజు పేరే కావాలని కొడుక్కి ఆ పేరు పెట్టాడు.

ఆ మధ్యోసారి కేశవరావు ఏవో నాటకాలూ అవీ వెయ్యటానికని టూర్ వెళ్ళి నెలకి తిరిగొచ్చాడు. 'నాగరాజూ' అని కొడుకుని పిలవగానే చిన్న సైజు 'తల మాసినవాడిలాగా కొడుకు ప్రత్యక్షమయ్యాడు. ఈయన ప్రయాణ బడలికంతా ఎగిరిపోయింది. నాగరాజు వంక జాగ్రత్తగా చూశాడు.

మీసాలు కూడా కిందికి జారటం మొదలుపెట్టాయి. ప్రమాద పరిస్థితిని పసిగట్టాడు కేశవరావు.

వెంటనే నాగరాజు నో కుర్చీ తెచ్చుకుని కూర్చోమని - జుట్టు. తల. హృదయం బుద్ధీ. మీసాలూ. గుణాలు. హుందాతనం.



# విలువలు



## అక్కినేని కుటుంబరావు

జులాయితనం. వెకిలి వ్యవహారం. నీట్ నెస్ యిలా చాలా చాలా చెప్పి "అర్థమైందా" అని అడిగాడు.

"అరగంటలో నువ్వే చూద్దూగాని యిక ఆపు నాన్నా" అని నాగరాజు బైటికెళ్లాడు. నీట్‌గా క్రాఫ్ చేయించుకున్నాడు రాజ్ కపూర్‌లా మీసాలు.

సంతృప్తిగా తలపంకించాడు కేశవరావు. అతని కళ్లల్లో ఆనందం. హృదయంలో గర్వం.

క్యూలో ముందూ వెనకా ఒకటే గోలగా వుంది. టైం చూశాడు కే శ వ రా వు. పదకొండయ్యి రెండు నిమిషాలయింది. మరో పదిహేను నిమిషాల్లో మల్లీశ్వరి చూస్తాననుకోగానే కేశవరావుకి హృదయం లోంచి ఆనందం. సంతోషం కెరటాల్లాగా లేచాయి.

అతనికి మల్లీశ్వరి సినిమాకెళ్ళిన ప్రతి థియేటరూ. ప్రతి సందర్భమూ. ఎవరితో వెళ్ళిందీ అన్నీ గుర్తున్నాయి. మొట్ట మొదటిసారి ఝాన్సక్కతో వెళ్ళాడు. ఆ సినిమా చూస్తూ అక్క పొందిన సంతోషం తనకిప్పటికీ బాగా జ్ఞాపకం. కేశవరావు హృదయం బాధగా మూల్గింది ఝాన్సక్క గుర్తుకు రాగానే. ఇప్పుడు తన కన్నా ఝాన్సక్కే చిన్నది. ఆ సినిమా చూసొచ్చిన రెండు మూడు సంవత్సరాలకే అక్కకేదో జబ్బు చేసి చచ్చిపోయింది. తనెంత ఏడ్చాడు? తన అక్క తన స్నేహితురాలు. తనని అమితంగా ప్రేమించిన మనిషి చచ్చిపోయింది గదూ. ఎన్ని పాటలు ఎంత చక్కగా పాడేది. ఎంత అందంగా వుండేది. కేశవరావు నెమ్మదిగా ఆ మూడ్‌లోంచి ప్రయత్నపూర్వకంగా బయటపడ్డాడు. తర్వాత.... తర్వాతెప్పుడు చూశాడు మల్లీశ్వరి?

ఆఁ— కైకలూరు కుమారీలో. ఎవరో పారేసుకున్న పది రూపాయలు తనకి దొరికి ఆ పారేసుకున్నతనికిస్తే అతను పావలా యిచ్చాడు. ఆ పావలా పెట్టి మల్లీశ్వరి చూశాడు. అప్పుడు మొదటిసారి కన్నా బాగా అర్థమైంది.తను కూడా మల్లితో. నాగరాజుతో కలిసి వాళ్ళు నవ్వితే నవ్వి వాళ్ళు ఏడిస్తే ఏడ్చాడు.

తర్వాత.... గుడివాడలో. అది ఎవరితో కల్సి చూశాడో గుర్తొచ్చి కేశవరావు మళ్ళీ బాధలో కెళ్ళాడు. మూడోసారి అతనూ, చౌదరీ కల్సి చూశారు. అప్పుడు వీళ్ళిద్దరూ గొప్ప స్నేహితులు. ఇద్దరిదీ ఒకే ప్రాణ మన్నట్లు వుండేవాళ్ళు. ఇద్దరూ లోకాన్ని కొత్త అర్థాల్తో. కొత్త జ్ఞానాల్తో చూస్తున్నారు. స్నేహం ప్రేమా యౌవనం ఏమిటో తెలుస్తున్నాయి .... సరే ఎన్నో ఏళ్ళు అలా గడిచి గడిచి చివరికి.... ఆమధ్య యిద్దరూ ఘోరమైన పరిస్థితిలో విడిపోయారు. అప్పుడు ఒక్క నిమిషమూ అతన్ని మర్చిపోని కేశవరావు ఇప్పుడు ఒక్క నిముషం కూడా అతన్ని తల్చుకో కూడదు అనుకుంటాడు. చాలా ఏళ్ళతర్వాత మళ్ళీ అక్క తర్వాత.... స్నేహితురాలితో కల్సి మల్లీశ్వరి చూశాడు కేశవరావు.

కేశవరావూ. సుగుణా మల్లీశ్వరి చూస్తూ చూశాక మల్లీశ్వరిలోని కృష్ణశాస్త్రిగారి పాటలూ. రాజేశ్వరరావుగారి సంగీతమూ. భానుమతిగారి అభినయమూ. యన్. టి. ఆర్. అందమూ. బి ఎన్. రెడ్డిగారి దర్శకత్వమూ వీటన్నిటి గురించీ, చెలికత్తె కమలాబాయి దగ్గర్నుంచీ ఏ ఒక్క వివరమూ పోకుండా ఎన్నిసార్లు ఎంత సంతోషంగానో మాట్లాడుకున్నారు. ఇక వాళ్ళ స్నేహంతో

బిరబిర చరచర పరుగున పరుగున<br>
వాగులు దాటీ వంకలు దాటీ<br>
పచ్చని తోటల విచ్చిన పూవుల్లా

# వ్యవహార పంచవింశతి

శ్రీరాముల దయచేయగ
స్వారాష్ట్రము వచ్చె మనకు. వడి నా వెనకన్
ప్రారంభమాయె నంత?
పోరాటము పదవులన్ని పొందగ పూభా!

నిక్కమగు దేశభక్తుల
పెక్కురు త్యాగంబు జేయ వెలసె స్వరాజ్యం
దక్కెట! నేడా భోగ్యము
చిక్కెనురా! స్వార్థపరుల చేతుల పూభా!

సత్యాహింసలు రెండును
నత్యంత పవిత్రమైన వను గాంధీజీ
హత్యకు పాల్పడినందున
సత్యాహింసలను ప్రజలు చంపిరి పూభా!

పదవియె దైవము. స్వర్గము
పదవియె సర్వార్థకామ ఫలదాయిని. ఆ
పదవిని గోల్పోవుట యను
నది మరణముతో సమాన మందురు పూభా!

గొప్పగ సన్మానించిన
చెప్పుల వర్షంబుతోడ చెండాడిన తా
నెప్పుడును లెక్క జేయడు
గొప్ప ప్రజానాయకునికి గురుతిది పూభా!



వేషాలు పెక్కువేసిన
కాషాయాంబరముదాల్చి గడ్డముంచినన్
ద్వేషేర్ష్య పక్షపాతము
లీషన్మాత్రంబు తగ్గ వందురు పూభా!

అరయంగ పచ్చగడ్డికి
ధర పెరిగెను మిక్కుటముగ ధారుణిలో కాం
దరు పెద్దలు మేయుటయే
సరియగు కారణ మటంచు పణిగిరి పూభా!

పదవీ వ్యామోహముచే
పదపడి పార్టీలు మార్చి ప్రాధేయతతో
పదవిగలవాని పదములు
పదలని ఆ ఘనుని జూడ వలదుర పూభా!

కల్తీ కలియని సరుకులు
సుల్తానులకైన లేవు చూడగ ధరలో
కల్తీ చక్కని కళయై
వెల్తురు వలె వ్యాప్తి జెందె వినరా! పూభా!

ధరవరల నదుపు జేయుట
పరిపాలకు లందు లేదు పరికింపగ. దు
ష్కరులైన బ్లాకుమార్కెటు
పరిరక్షకులందె విలచె భళిరా! పూభా!

—పూభా

కొమ్మల మోగే కోయిల జంటలా" మారి పోయారు.

ఇప్పుడసలు సుగుణతోనే కల్సి రావాల్సింది. కానీ ఆవిడ అనుకోకుండా విజయవాడ వెళ్ళింది. ఆ దిగుల్ని మర్చిపోవచ్చు ఈ సినిమాలోనని కేశవరావు ఒక్కడే వచ్చాడు. వీళ్ళిద్దరికీ నాగరాజొక్కడు. వాడు పొద్దున్నే ఫ్రెండు దగ్గరకని వెళ్లాడు. ఇద్దరూ కల్సొస్తే ఎంత బాగుండేది అనుకున్నాడు కేశవరావు.

టిక్కెట్లిచ్చే అతనొచ్చాడు. టికెట్ దొరికింది కేశవరావుకి. ఇంకా చాలా ఉన్నాయి. అందరికీ దొరుకుతాయే అనుకొని సంతోషంగా గబగబా వెళ్ళి హాల్లో కూచున్నాడు. హాలంతా గోలగోలగా ఉంది. ఎంత గోలగా ఉందంటే అసలీ గోల మల్లీశ్వరి మొదలయ్యాక కూడా యిలానే ఉంటుందా అన్నంత భయంగా ఉంది. ఈ గోల వినపడని ఉపాయం వుంది. అదే ఆలోచనల్లో పడిపోవటం. ఎవరితో మళ్ళీ మల్లీశ్వరి ఎప్పుడు చూశామూ!! అని ఆలోచనలో పడిపోయాడు కేశవరావు. ఆ! నీరసుడితో. నీరసుడు గుర్తురాగానే కేశవరావుకి నవ్వు వచ్చింది. నీరసుడి అసలు పేరు వేరే వుంది. నీరసుడు ఎప్పుడూ నీరసంగా ఉండేవాడు అన్నీ నీరసంగా చెబుతుండేవాడు. అన్నిటినీ అనుమానిస్తుండేవాడు. వయసులో తన స్నేహితులందరిలో చిన్నవాడు. మంచివాడు. నీరసుడూ తనూ కల్సి మల్లీశ్వరి చూసి బైటికి వొచ్చిన అయిదు నిముషాలకి....మల్లీశ్వరి చూడాలి చూడాలి అంటూ మొదటిసారి చూసిన నీరసుడ్ని అడిగాడు కేశవరావు "ఎలావుంది?" అని "బాగుంది. కానీ నేనో లోపం కనిపెట్టాను" అన్నాడు నీరసుడు చాలా సంతోషంగా. ఆ లోపంతో ఆ సినిమా తీసిన బి. యన్. రెడ్డిగారిమీద ఆరాధనతో అతని కళ్ళు మెరిశాయి.

"కేశవరావు చిత్రంగా చూశాడు నీరసుడి వంక.

"మల్లీశ్వరి గురించేనా నువ్వు మాట్లాడేది" అన్నాడు.

"అవును"

"బి. యన్. రెడ్డి తీసిన మల్లీశ్వరిలో.."
అన్నాడు కేశవరావు.

"అవును. భానుమతిగారున్న మల్లీశ్వరిలో...." అని సంతోషాన్ని అణుచుకుందుకు ప్రయత్నిస్తున్నాడు నీరసుడు.

"ఏమిటా లోపం" అన్నాడు కేశవరావు అతిప్రయత్నం మీద సహనం తెచ్చుకుని. "నువ్వు సరిగ్గా చూశావో, లేదో గాని మల్లీ. నాగరాజు ఆడుకుంటారే ఆ బావి దగ్గర అక్కడ పచ్చగడ్డి వాళ్ళు చిన్నప్పుడెంత. ఎలా వుందో వాళ్ళు పెద్దయ్యాక కూడా అంతే. అలాగే వుంది. అంతేకాదు అక్కడే ఒక గడ్డివామి ఉంటుంది. అదికూడా వాళ్ళ చిన్నప్పుడూ. పెద్దప్పుడూకూడా ఒక్కలాగే వుంటుంది" అని ఒక విజయవంతమైన నవ్వు నవ్వాడు. కానీ అది ఒక వెర్రి నవ్వులా కనపడింది కేశవరావుకి. "ఓహో నువ్వు నిజంగా జీనియస్సువోయ్ నీరసుడా నీకివ్వాళ్టి నుంచీ నీరసుడనే పేరు ముందు జీనియస్ అనే బిరుదు కూడా తగిలిస్తాములే. నువ్వివ్వాళ్టి నుంచీ జీనియస్ నీరసుడివి.

అయితే, మల్లీ, నాగరాజూ "రావివెట్టూ తిన్నెచుట్టూ" పాడుతూ ఆడుకుంటుంటే నువ్వు అక్కడ గడ్డి ఎంత ఎత్తున వుంది? అదింకా ఎన్నాళ్ళకు కోతకొస్తుంది? ఆ వామి ఎన్ని గేదెలకి వొస్తుంది? ఇదన్నమాట

చూస్తున్నావు. వాళ్ల పెద్దాళ్ళయ్యి భానుమతీ. రామారావూ. కృష్ణశాస్త్రిగారు ఎంతో మధురంగా రాసిన గీతాలకి అభినయం చేస్తున్నా, ఘంటసాల అమృతాన్ని కురిపించినా, రాజేశ్వర్రావుగారు ఎంత అద్భుతంగా సంగీతం సమకూర్చి. ఛాయాగ్రాహకులూ. ఆర్ట్ డైరెక్టర్లూ. టెక్నీషియన్లూ ఎంత మంది తమ శక్తులన్నీ పెట్టి కమనీయంగా చిత్రించినా. మనకి మాత్రం పెరగని గడ్డి తరగని వామీ యిదేనన్నమాట కనపడింది" కేశవరావుకి అంటుకోవాలేగాని అతన్నిక ఎవరూ.... చివరికి తనను తను కూడా.... ఆపలేరు. ఇతని మూడ్ చూసయినా ఆగవల్సింది సీరసుడు. కానీ అతను జీనియస్ సీరసుడయ్యె! ఎలా ఆగుతాడు?

"అంటే తప్పుల గురించి మాట్లాడకూడదా?"

"నోర్మూయవోయ్. వచ్చాడు మాలావు మొనగాడు మల్లీశ్వరిలో తప్పులు పట్టుకోటానికి. మల్లీశ్వరిలోని మంచి అంశాల్ని గురించి మాట్లాడ్డానికి నీ జన్మ చాలదు. ఇంత నువ్వు తప్పులు పట్టుకుంటావా? అసలు నేనెప్పుడూ ఆ గడ్డినే చూడలేదే. పంది బురదకోసం వెతికినట్టు నీ కళ్ళు ఈ అడ్డమైన గడ్డి కోసమూ ఎందుకు వెతుకుతాయో?"

"నువ్వు చూడలేదంటే అది నీ తప్పు. అటువంటప్పుడు అసలా గడ్డెందుకు పెట్టాలి సినిమాలో" అన్నాడు సీరసుడు.

"సంగీతమూ, సాహిత్యమూ మింగుడు పడని జంతువుల విరసంకోసం ఆ గడ్డి పెట్టుంటాడు దర్శకుడు. నిజంగా బి.యన్. రెడ్డి గొప్పదనం నాకిప్పుడు మరీ స్పష్టమయింది." ఇక మళ్ళీ ఎప్పుడూ జీనియస్ సీరసుడితో కల్సి కేశవరావు ఏ సినిమాకీ వెళ్ళలేదు. కేశవరావు మంచి మంచి సినిమాలు చూస్తాడు. స్నేహితులకు చూడమని చెబుతాడు. ఇతను చెప్పినా చూడని స్నేహితుల మీద అలుగుతాడు కోప్పడతాడు. లైట్లు ఆరిపోయాయ్. తలుపు లేసేశారు. మల్లీశ్వరి మొదలయింది.

కేశవరావుకి పదోసారి మల్లీశ్వరి మీద నుంచి దృష్టి వెనక్కి మళ్ళింది. ఇతని వెనక ఎవరో "జులాయి వెధవలు" చేరారు. వాళ్ళకి మల్లి నవ్వుతోంటే వెటకారం. మల్లీ, నాగరాజు మాట్లాడుకుంటుంటే వెటకారం. పాటలు.... ఏ పాటలు? ఘంటసాలా, భానుమతీ, రాజేశ్వర్రావుగార్లు అమృతమయం చేసేసిన పాటలు వస్తుంటే కూడా వెటకారాలు చెయ్యటమే. ఒకడు ఏదో ఒక కామెంట్ చెయ్యటం. మిగతా యిద్దరూ నవ్వటం.

సినిమాని ఆనందంగా చూస్తున్న వాళ్ళే మనుకుంటారోనన్న ఆలోచన లేదు. పైగా వాళ్ళ తెలివినీ, హాస్యప్రియత్వాన్నీ మిగతా జనం మెచ్చుకుంటారని అనుకుంటున్నారులావుంది. ఒకటే నవ్వులు. కేశవరావుకి తల పగల గొడ్తున్నట్లుంది వాళ్ళ న్యూసెన్సుకి. లేచి సీరియస్‌గా వార్నింగ్ యిద్దామనుకుంటే యింకా రెచ్చిపోతారేమోనని భయం.

"పిలచిన బిగువటరా ఔరా
చెలువలు తామే వలచి వచ్చిన...."

వెనకనుంచి కామెంట్ రానే వచ్చింది.

"చీరలు విలిచి వచ్చిన బిగువుండదు" అని. మిగతా యిద్దరూ యితనో కల్సి పగలబడి కోడి కేర్తున్నట్టుగా నవ్వులు. వాళ్ళ నవ్వులూ గోలల్లో మల్లీశ్వరి చివరి చరణంలోకి వొచ్చేసింది.

"అందగాడ! యిటు తొందర చేయగ"

"తొందరంటరోయ్" మళ్ళీ కేరింతలూ నవ్వులూ కేశవరావుకి లేచి బైటికెళ్ళామా అనిపించింది వీళ్ళని లెక్కచెయ్యకుండా సినిమాలో లీనమవ్వాలని ప్రయత్నించాడు. పధ్నాలుగోసారి వాళ్ళని చూడాలన్న కోర్కెని బలవంతాన అణుచుకుని సినిమాలో లీనమయ్యాడు.

మల్లిని రాణీవాసం పంపుతూ అమ్మలక్కలు "పోయి రావే తల్లి ...." పాడుతున్నారు. వెనక వాళ్ళని యిక ఎవరూ ఆపలేరనన్నంత గోల చేసున్నారు

"సౌభాగ్య రాశివే మా భాగ్యలక్ష్మి" అనగానే హాలులో సగం మంది ఖిత్తరపోయేట్టు కేకలేశారు వీళ్ళు.

"భాగ్యలక్ష్మి లాటరీ టిక్కెట్. వెల ఒక్క రూపాయి" అని ఒకడు.

"బంగరు బంగరు లాటరీ భాగ్యలక్ష్మి లాటరీ" అని ఒకడూ గొంగోల చేశారు.

"ఎవరే పిలిచే రల్లన మెల్లన?

పిల్లనగ్రోవిని ప్రియా ప్రియా" పాట వస్తోంటే వాళ్ళు ముగ్గురూ లేచి బైటికి వెళ్ళారు. ఇక రాకుండా వుంటే బాగుండు ననుకున్నాడు కేశవరావు. అతనికి ఘోరమైన పశ్చాత్తాపంగా వుంది ఆ పూట. ఆ సినిమాకొచ్చి అంత దరిద్రపు వెధవల దగ్గర కూర్చోవాల్సొచ్చినందుకు.

"ఎవరే పరచే రినుక బయలుల

మల్లెల శయ్యల ప్రియా ప్రియా" కృష్ణశాస్త్రిగారి ఊహాలోకాల్లోకి మళ్ళీ వెళ్ళాడు.

ఇంటర్వెల్ యిచ్చారు.

జనం గోల మళ్ళీ మొదలు. మల్లీశ్వరి చూస్తూ అంతంత గోలలు ఎలా చేస్తారు జనం" అని ఆశ్చర్యపోతాడు కేశవరావు ప్రతిసారీ.

మల్లీశ్వరి తర్వాత వేయబోయే సినిమా గురించి చూపించారు. నలుగురు ఆడ కూతుర్లు. ఒకావిడా చాలా సిగ్గుపడిపోతోంది ఇంతమంది జనానికి గోచి పెట్టుకుని కనపడటానికి. మరొకామె సంతోషిస్తోంది అంతే గోచి పెట్టుకున్నందుకు. మరొకావిడైతే ఏమిటీ ఆచ్ఛాదనలు అన్నట్టు ముఖం చీదరగా పెట్టింది.

నాలుగో ఆవిడ తనకు అంతకన్నా పెద్ద ముక్క దొరకలేదని చూసేవాళ్ళని నమ్మమంటోన్నట్లు చూస్తోంది. ఒక అడవి దున్నలాంటి ముసలి ఖడ్గమృగం ఆ నలుగుర్నీ కాళ్ళతోనూ చేతుల్తోనూ పట్టుకున్నాడు.

ఆ సినిమా పేరు చదవటానిక్కూడా మనస్కరించక కేశవరావు కళ్ళు మూసుకుని తల చేతుల్లో పెట్టుకుని సర్వం కోల్పోయిన వాడిలా దిగాలుపడి కూర్చున్నాడు. అతని మనసునిండా దేశం. జనం.

## 'బుద్ధిజీవి', 'అగాధాల అంచులలో' ప్రశ్నావళి

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలో "బుద్ధిజీవి" (రచన- మైనంపాటి భాస్కర్) "అగాథాల అంచులలో" (రచన— కురుమద్దాలి విజయలక్ష్మి) సీరియల్స్ ప్రచురణ ముగిసింది. ఈ రెండు సీరియల్ నవలలు పాఠకులను విశేషంగా ఆకట్టుకున్నట్టు మా కార్యాలయానికి అధిక సంఖ్యలో వచ్చిన. వస్తున్న ఉత్తరాలు రుజువు చేస్తున్నాయి. సైన్స్‌ఫిక్షన్ నవలలకు క్రొత్త చరిత్ర సృష్టించిన "బుద్ధిజీవి" గురించి: సస్పెన్స్, అడ్వెంచర్, సెంటిమెంట్‌లు కలగలిపి సాంఘిక నవలా ప్రపంచంలో కొత్త సీమల్ని తాకిన "అగాధాల అంచులలో" గురించి ఆలోచనాత్మకమైన పాఠకుల అభిప్రాయాలను దృష్టిలో వుంచుకొని వారి సౌకర్యార్థం 'బుద్ధిజీవి', 'అగాధాల అంచులలో' రచయిత(త్రు)లచే ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రికలో పాఠకుల ప్రశ్నలకు సమాధానాలు యిప్పించడానికి సంకల్పించాము. ఈ సీరియల్స్‌పై ప్రశ్నల ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకోదలచినవారు 'బుద్ధిజీవి, అగాధాల అంచులలో' ప్రశ్నావళి, C/o ఎడిటర్, ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, పోస్టు బాక్సు నెం. 712, విజయవాడ–520 010 చిరునామాకు వెంటనే వ్రాయాలి. —ఎడిటర్

## శ్రీ శ్రీ పిండి మిల్లు



నెల్లూరు పట్టణం దక్షిణ శివారులోని గాంధీనగర్‌లో ఈ శ్రీశ్రీ పిండి మిల్లు పని చేస్తోంది. ఇది స్థాపించి ఎన్నాళ్ళయిందో ప్రస్తుత యజమాని శ్రీ అమర్తలూరు సుబ్రహ్మణ్యంకు తెలియదు. ఆయన దీనిని కొనుగోలు చేసి నడపడం ప్రారంభించింది ఇటీవలనే. రెండు మూడు చేతులు మారి ఈ మిల్లు ఆయన అధీనంలోకి వచ్చింది. శ్రీశ్రీ బ్రతికి వుండగానే ఆయన పేరిట పిండి మిల్లు కట్టించిన మహానుభావుడికి తెలుగు జాతి రుణపడి వుంటుంది. సేకరణ: బి. వి. ఎస్. ప్రసాద్, నెల్లూరు.

సంస్కృతి. విలువలు గందరగోళంగా తిరుగుతుండగా మళ్ళీ మొదలయింది మల్లీశ్వరి.

"ఊరి గుడిలో రావికావలి
నాటి వలపుల మాటలన్నీ
నేలపాలై పోయెనే. గాలి మేడలు కూలెనే" అంటూ మల్లీశ్వరి బాధపడుతుంటే హాల్లో వున్న ప్రేక్షకుల్లో బహుశా సగం మంది కన్నా ఎక్కువమందే బాధపడుతున్నారు. వెనక మిత్రత్రయం ఎప్పుడొచ్చి కూర్చున్నారోగాని—

"ఛేయ్! చంపుతావేమే" అని ఒకడు పెద్దగా కేకేశాడు ముగ్గుర్లోంచి. ఆ కేకకి తననవమానించినట్లు ఫీల్ అయిందా భానుమతి అన్నట్టు వెంటనేఆమెమాయమయింది కరెంటు పోయింది. జనం ఈలలేసి కేకలేసి కుర్చీలు టపటపాకొడుతున్నారు కేశవరావుకి దుఃఖంకట్టలుతెంచుకు వస్తోంది లోపలినుంచి. ఎందుకు ఈ ప్రజలిలా ఉన్నారు? వాళ్ళ మీద కోపం రాబోతుండగా కేశవరావు తనని తాను మందలించుకున్నాడు. తనకి తెలుసు. ఏ సంస్కృతి. ఏ విషపు వాతావరణం ఈ దేశాన్నీ. ఈ దేశ ప్రజల్నీ మంచి కళను ఆనందించలేని స్థితికి తీసుకొచ్చిందో. ఏ వ్యవస్థ ఈ ప్రజల్ని తన విషపు కౌగిలిలోకి తీసుకుని ఏది మంచీ ఏదీ చెడ్డ అనే విచక్షణా జ్ఞానాన్ని సైతం తెలియని స్థితికి తెస్తుందో, ఆ వ్యవస్థపై కోపం రావాలి. జనం మీదకాదు.

వెనక ముగ్గురు....వాళ్ళ ముఖాలు చూస్తే బాగుండుననే కోరికని పదిహేనోసారి అణుచుకున్నాడు కేశవరావు. గోల గోలగా నవ్వుతున్నారు. మనుషులకి నవ్వు ఒక వరం కదా. కానీ వీళ్ళ నవ్వులో ఎంత వెకిలితనం? ఎంత కసి? ఎవరిమీద అదంతా? శ్రీశ్రీ గేయం గుర్తొచ్చింది.

"నీవు చూసే వెకిలి చూపూ. నీవు తీసే కూనిరాగం."

మాకు తెలియని నీ ప్రపంచపు మహారణ్యపు చిక్కుదారులు"

ఈ దుర్మార్గపు వ్యవస్థకు బలై దానినే వెక్కిరిస్తున్నారా వీళ్ళు.

మూడు పశువులు.... చాలా వికృతంగా కేశవరావు మనసులో నర్తిస్తున్నాయి.

ఇక లాభం లేదనుకుని పదిహేడోసారి తన కోర్కెనణచుకోలేక, లేచి ఆ మూడు పశువుల వంకా చూశాడు కేశవరావు.

అంతే— లేచినవాడు నిలబడలేక పోయాడు. ఎటూ నడవలేకపోయాడు.

అందుకే తన సీట్లో నే కూలబడి పోయాడు.

మల్లీశ్వరి పారవశ్యం అతని బుర్రలోంచి దిగిపోయింది.

మల్లీశ్వరి చూస్తూ వెకిలి కామెంట్సు చేసిన—

మల్లీశ్వరి చూస్తూ పశువుల్లా ప్రవర్తించిన—

మల్లీశ్వరిని చూసి ఆనందిస్తున్నవారికి అపరిమితమైన అసహ్యాన్ని కలిగించిన ఆ ముగ్గుర్లోనూ...

ఇద్దరికి కేశవరావు కిష్టంలేనట్టే చెవుల్ని కప్పేసేలా జుట్టూ, మూతి మీదనుంచి వాలిపోయిన మీసాలూ ఉన్నా— మూడో అతను మాత్రం నీట్‌గా ఉన్నాడు. కేశవరావుకి నచ్చేట్టే వుంది జుట్టు.

కానీ— అతన్ని. ఆ ముగ్గురు పశువుల్లో ఒక పశువుని తన పుత్రరత్నంగా, పైగా నాగరాజనే పేరు గలవాడిగా గుర్తించే సరికి కేశవరావుకి ఎక్కడలేని నిస్సత్తువా కమ్మేసింది. తనకీ, సుగుణకీ పుట్టినవాడు నాగరాజు. వాడు యిలా ఉన్నాడన్నమాట!

కేశవరావు కలలు—

అతని కళాత్మక హృదయం—

అతని విలువలు. అతని సంస్కారం అన్నీ కళ్ళముందే ధ్వంసం అవుతుంటే చూడలేనట్లుగా తల పట్టుకుని అలానే కూలబడిపోయాడు కేశవరావు.

